క్లుప్తంగా

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం



గట్టు: ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రంజిత్‌కుమార్ అన్నారు. బుధవారం సమితి జిల్లా కార్యాలయంలో ఆలూరు గ్రామ నూతన కమిటీని ఆయన ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా పూల జమ్మన్న, ఉపాధ్యక్షుడిగా నర్సింహ, కార్యదర్శిగా వడ్ల గోపాల్, సహాయ కార్యదర్శులుగా నర్సింహ, మునెప్ప, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా వీరేష్, సభ్యులుగా వీరన్న, లక్ష్మన్న, దేవన్న, రమేష్, తెలుగు రాముడు, వీరేష్, బుడ్డన్న, జమ్మన్న, రఘుపతి, వీరన్న, నర్సిములు, వీరన్నలు ఎన్నికయ్యారు.

తాగునీటి సమస్య తీర్చాలని కలెక్టర్‌కు వినతి

గద్వాల రూరల్: కొన్ని రోజుల నుంచి సరఫరా కావడం లేదని గట్టు మండల ప్రజలు బుధవారం కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతి పత్రం అందజేశారు. 4,5,6 వార్డులలో 20రోజుల నుంచి సమస్య తీవ్రంగా ఉందని వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. వార్డు మెంబర్ రాజు, వార్డు సభ్యులు ఉన్నారు.

అధ్యాపకుడు నర్సింహులుకు డాక్టరేట్



గద్వాల న్యూటౌన్: స్థానిక ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాల కామర్స్ డిపార్ట్‌మెంట్ విభాగాధిపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నర్సింహులుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. 'కస్టమర్ సాటిస్ఫాక్షన్ ఆన్ టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్ రూరల్ ఏరియా ఆఫ్ కామారెడ్డి డిస్ట్రిక్–కంపారేటివ్ బిట్వీన్ బీఎస్ఎన్ఎల్ అండ్ రిలయన్స్ జియో' అనే అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ వై. కృష్ణమోహన్ నాయుడు ఆధ్వర్యంలో చేసిన పరిశోధనలకు గాను నర్సింహులుకు అరుదైన గౌరవం దక్కింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సుకుమార్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, అధ్యాపకులు, సిబ్బంది బుధవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



ఉండవెల్లి: మండలంలోని పుల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రవిశంకర్ వినూత్న బోధనలకు గాను జాతీయ స్థాయిలో ఎంపికై అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా బుధవారం వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు ఉపాధ్యాయుడిని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మజ్జిగ స్వామి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్



ఉండవెల్లి: మండల కేంద్రంలో సర్పంచ్ రేఖ ముస్లింలకు బుధవారం ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సయ్యద్ రెహ్మాన్, రఫీక్, ఖతాల్, హనీఫ్, మక్తర్ భాషా, పెద్దబాస్ మియ్యా, ఖాజామోద్దీన్, ముస్లింలు పాల్గొన్నారు.

శాంతినగర్: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు విద్యాసంస్థల అధినేతలు షాలు, మక్బూల్‌బాషా టీచర్స్ కాలనీలోని వారి స్వగృహంలో బుధవారం ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రజాక్ మౌలానా, ఖలీముల్లా మౌలానా తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల సందర్శన

ఉండవెల్లి: మండల కేంద్రంలోని వెంకటరమణ కాలనీలో ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని బీఎస్పీ నాయకులు ప్రభుదాసు, శివ డిమాండ్ చేశారు. బుధవారం పాఠశాలను వారు సందర్శించారు. 1 నుంచి 5 వ తరగతి వరకు ఒక్క ఉపాధ్యాయుడే పాఠాలు బోధిస్తున్నారని విద్యార్థులు వారి దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఈశ్వర్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధే ధ్యేయం



వైకుంఠ రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి

గద్వాల రూరల్: పట్టణ అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో రూ.13.65 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని, టీటీడీ కల్యాణ మండపం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, వైస్ చైర్మన్ బాబర్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, గ్రంథాలయ జిల్లా చైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు మురళి, శ్రీను, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, నరహరిగౌడ్, పాల్గొన్నారు. అదేవిధంగా రూ.10 లక్షల వ్యయంతో లింగంబాగ్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కమిషనర్ నర్సింహ, డీఈ సందీప్, కౌన్సిలర్ నరహరి, శ్రీనివాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం కోసం సీఎం రిలీఫ్‌ఫండ్ ఉందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్‌కి చెందిన నాగేశ్వర్‌రెడ్డి, జయమ్మలకు ఎల్‌వోసీ చెక్కులు అందజేశారు.

గట్టు: మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గట్టు, మాచర్ల గ్రామాలకు చెందిన ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్, సర్పంచులు ధనలక్ష్మి, సిద్ధిరామప్ప, హనుమంతు, ఇమాంసాబ్, ఎండీ అలీ, పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

ధరూరు: మండల కేంద్రంలోని మసీదు వద్ద రంజాన్ తోఫా(కిట్ల) ముస్లింలను బుధవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం రైతు వేదిక వద్ద సీఎం రిలీఫ్ ఫండ్, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఎంపీపీలు నజీమున్నీసా బేగం, ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్ నాగిరెడ్డి, డీఆర్ విజయ్‌కుమార్, రఘువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ పద్మమ్మ, ఎంపీటీసీ శివలీల, యూత్ అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

మండల ఏర్పాటుపై హర్షం



సంబరాలు చేసుకుంటున్న నాయకులు



ఎమ్మెల్సీ చల్లాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఎర్రవల్లిచౌరస్తా: నూతన మండలంగా ఎర్రవల్లి ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిలకు ఇటిక్యాల మండల ప్రజాప్రతినిధులు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ హనుమంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రంగారెడ్డి, షేకుపల్లి సర్పంచ్ రవీందర్‌రెడ్డిలు హైదరాబాద్‌లోని మంత్రి, ఎమ్మెల్సీ కార్యాలయాల్లో కలిసి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. నియోజకవర్గంలో గొందిమల్ల రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.90 కోట్లు విడుదల చేసిందని ఎమ్మెల్సీ చల్లా తెలిపారు.

అదేవిధంగా ఎర్రవల్లి మండలాన్ని ప్రకటిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడంతో బుధవారం ఇటిక్యాల మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేసి పటాకులు కాల్చారు. అనంతరం కూడలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ స్నేహ మాట్లాడారు. మండల సాధన కోసం ప్రజల కృషి మరిచిపోలేమన్నారు. మండల ఏర్పాటుకు సహకరించిన మంత్రి నిరంజన్‌రెడ్డికి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సాధన సమితి నాయకులు రాఘన్న, శ్రీధర్‌రెడ్డి, గుమ్మగోవర్ధన్, లోకారెడ్డి, నాగబలిమి, శేషు, నర్సింహారెడ్డి, బజారి, ఉశేన్, పెద్ద సంజీవనాయుడు, ఈరన్న, సుధాకర్‌రెడ్డి, లక్ష్మన్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు



గట్టు: మండలంలోని అరగిద్ద, ఇందువాసి గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్నాయి. బుధవారం రెండు గ్రామాల్లో కంటి పరీక్షలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మొత్తం 299 మంది కంటి పరీక్షలు, 17 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. అదేవిధంగా 21 మందికి కంటి అద్దాల కోసం ప్రతిపాదనలు పంపించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు తిమ్మప్ప, నర్సింహులు, హెల్త్ సూపర్‌వైజర్లు మక్సూద్, స్వర్ణలత, వెంకటాద్రినాయుడు, ఏఎన్ఎంలు నర్మద, తాహేరా, ఈశ్వరమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టండి



అయిజ: పట్టణంలోని భరత్‌నగర్ కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతూ కాలనీవాసులు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గోల్కొండ నర్సయ్యకు వినతిపత్రం అందజేశారు. మురుగు కాలువలు నిర్మాణాలు లేక రోడ్లపై నీరు నిల్వ ఉంటుందని వివరించారు. దీంతో దోమల బెడద అధికంగా ఉందని పేర్కొన్నారు. కాలనీలో సీసీరోడ్లు, డ్రైయినేజీలు నిర్మించాలని విన్నవించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి భగత్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న వంగూరు రాములు

గద్వాల అర్బన్: ఈనెల 29న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేద్దామని హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎస్‌జీఓ భవనంలో జిల్లా జనరల్ బాడీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ప్రభుత్వం తక్షణమే వీఓఏలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నర్సింహ, సహాయ కార్యదర్శిలు గంగన్న, వెంకట్రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి వీవీ నర్సింహ, ఉప్పేరు నర్సింహ, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్ల పనులు నాణ్యతగా చేపట్టాలి

అలంపూర్: సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని 8, 9వ వార్డులో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో రూ.6 కోట్ల వ్యయంతో అన్నీ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, నాయకులు జయరాముడు, వెంకట్రామయ్య శెట్టి, రాజేష్, హరిబాబు తదితరులు ఉన్నారు.

బరువు తక్కువ పిల్లలపై దృష్టి

గట్టు: తక్కువ బరువు ఉన్న పిల్లలపై అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక దృష్టిని సారించాలని మల్దకల్ ప్రాజెక్టు సీడీపీఓ కమాలాదేవి సూచించారు. బుధవారం పెంచికలపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి నెలా గ్రామీణ ఆరోగ్య పారిశుద్ధ్య దినోత్సవం నిర్వహించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్ల అప్పగింత



శాంతినగర్: సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు బుధవారం ఎస్ఐ శ్రీనివాసులు అప్పగించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని సెల్‌ఫోన్లు గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. కొన్ని రోజుల కిందట వడ్డేపల్లి మున్సిపాలిటీ, మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన పది మంది సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నూతన టెక్నాలజీ, సిబ్బంది సహకారంతో సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. అనంతరం బాధితులకు ఎస్ఐ ఫోన్లు అందించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం




బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ సరిత

మానవపాడు: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాలబండ్ల వృషభరాజాల బలప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తుందన్నారు. పాలబండ్ల జతల పోటీలో మొదటి బహుమతి రూ. 40వేలు బీరం బుల్స్ కొత్తూరు నంద్యాల, ద్వితీయ బహుమతి రూ.30 వేలు రామచంద్రారెడ్డి రాయవరం, నాగర్‌కర్నూల్ మూడో బహుమతి రూ. 20 వేలు అంజనమ్మ మునగాల కర్నూల్ చెందినవారు గెలుచుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఆత్మలింగారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, రైతుల సంఘం అధ్యక్షుడు బీమాశేఖర్‌రెడ్డి, నాగమద్దిలేటి, వెంకటేష్, మంజూర్, వెంకటేశ్వర్లు, దామోదర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, వెంకట్రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములవుదాం

అయిజ: మున్సిపాలిటీ అభివృద్ధిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని 18వ వార్డులో బలిజపేట, బోయపేట, పసలాది కాలనీలో సిబ్బందితో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తరుచుగా పారిశుద్ధ్య పనులు, తాగునీటి సరఫరా, రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని వివిధ కాలనీవాసులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అంబేడ్కర్ చౌక్ నుంచి వెంకన్న కట్ట వరకు సీసీ రోడ్డుపై ఉన్న మట్టి తొలగింపు పనులు పరిశీలించారు. సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న, లైన్‌మెన్ నరసింహులు, బిల్ కలెక్టర్లు అడివన్న, మహేంద్రనాథ్, నాగరాజు, ఆంజనేయులు, వీరేష్, అశోక్, జవాన్లు ప్రకాష్, ఆనంద్, సురేష్, జయరాములు పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలను అడ్డుకున్న జెడ్పీటీసీ



మట్టి తవ్వకాలను అడ్డుకుంటున్న జెడ్పీటీసీ కాశపోగు రాజు

శాంతినగర్: వడ్డేపల్లి మండలంలోని తనగల గట్టుపై అక్రమంగా తీస్తున్న ఎర్ర మట్టి తవ్వకాలను జెడ్పీటీసీ సభ్యుడు కాశపోగు రాజు బుధవారం అడ్డుకున్నారు. తనగల గట్టుపై 25 ఎకరాలకు అనుమతులు ఉన్నాయంటూ భారత్‌మాల రోడ్డు కాంట్రాక్టర్ మట్టి తవ్వకాలు చేపడుతున్నాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ ఆయన అనుచరులతో కలిసి గట్టు వద్దకు చేరుకొని ప్రభుత్వ అనుమతి పత్రాలు చూపించాలని సూపర్‌వైజర్‌ను కోరగా కలెక్టర్ ఇచ్చిన పత్రాన్ని చూపించారు. మైనింగ్, పొల్యూషన్ బోర్డు వారి అనుమతులు లేకపోవడంతో మట్టి తవ్వకాలను అడ్డుకున్నారు. జూలెకల్ శివారు ఆర్డీఎస్ కెనాల్ సమీపంలోని ఎర్రతిప్ప నుంచి మైనింగ్‌శాఖ అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నారని, ప్రభుత్వ సీలింగ్ భూములు, చెరువులను సైతం వదలకుండా రెవెన్యూశాఖ అధికారుల కనుసన్నల్లో మట్టి తరలిస్తున్నారని జెడ్పీటీసీ ఆరోపించారు.

క్రషర్ మిషన్ ఏర్పాటుపై ఆగ్రహం

మైనింగ్ శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి నుండి ఎలాంటి అనుమతులు లేకున్నా క్రషర్ మిషన్ ఏర్పాటు చేయడంపై జెడ్పీటీసీ మండిపడ్డారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫోన్‌చేయగా స్పందించలేదని ఆయన పేర్కొన్నారు.

వీఓఏల డిమాండ్లు నెరవేర్చాలి



మల్దకల్‌లో మాట్లాడుతున్న వీవీ నర్సింహ



ధరూరులో ధర్నా చేస్తున్న వీఓఏలు

కేటీదొడ్డి: వీఓఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు తిమ్మప్ప డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఐకేపీ ఆవరణలో వీవోఏలతో కలిసి నిరవధిక సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు కిరణ్, శ్రీనివాసులు, తిరుమల్, పావని, తదితరులు పాల్గొన్నారు.

ధరూరు: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం వద్ద సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన వీఓఏల సమ్మె మూడోరోజు బుధవారం కొనసాగింది. కార్యక్రమంలో వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాం అంజి, భీమేష్, భాగ్యలక్ష్మి, రూతమ్మ, తిమ్మప్ప, శివన్న, సత్యనారాయణమ్మ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్: వీఓఏల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నర్సింహ డిమాండ్ చేశారు. బుధవారం మండల మహిళా సమాఖ్య భవనం ఎదుట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వీఓఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. వీఓఏలను సర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో చెందిన అంజి, తిమ్మప్ప, గోవిందు, బాషా, చంద్రాములు, అపర్ణ, నవీన, ఏస్తేర్, తిరుమలేష్, మహేందర్, లోకనాథ్, మునిస్వామి, హనుమంతు, వెంకట్రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలని ఆందోళన



ఉండవెల్లిలో డీటీ జయంతికి వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు



మల్దకల్‌లో వినతిపత్రం అందజేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

ఉండవెల్లి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ బుధవారం ఇటిక్యాలపాడులోని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సురవరం లోకేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో డీటీ జయంతిలకు కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు రవి గౌడ, బాలకృష్ణ, నాగరాజు, కవిత, జ్యోతి, ధనుంజయ్ రెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్: నాలుగేళ్లు పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం ఎంపీపీ రాజారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యదర్శులను రెగ్యులర్ చేయడంతో పాటు పరస్పర బదిలీలు, స్పౌస్ బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. 317 జీఓతో నష్టపోయిన కార్యదర్శులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాఘవేంద్ర, సత్యానారాయణ, అంజనేయులు, పరుషరాముడు, అయ్యప్ప రెడ్డి, సరిత, హారిక, మారెప్ప, లావణ్య పాల్గొన్నారు.

దురుద్దేశంతోనే మంత్రిపై ఆరోపణలు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ

అలంపూర్: రాజకీయ దురుద్దేశంతోనే మంత్రి నిరంజన్ రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కిషోర్ అన్నారు. బుధవారం పట్టణంలోని హరిత టూరిజంలో మున్సిపల్ చైర్‌పర్సన్, పట్టణ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కిషోర్ వేర్వేరుగా మాట్లాడారు. మంత్రికి చెందిన భూముల్లో ప్రభుత్వ, ఆర్డీఎస్ కోసం సేకరించిన భూములు ఉన్నాయని చేసిన ఆరోపణలను ఖండించారు. అదేవిధంగా మంత్రిపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని జెడ్పీటీసీ శంషాద్‌ఇస్మాయిల్, ఎంపీపీ బేగంలు అన్నారు. పట్టణంలోని జెడ్పీటీసీ నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్‌లు నారాయణ రెడ్డి, జితేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ సుదర్శన్ గౌడ్, నాయకులు శ్రీనివాసులు, వెంకట్రామయ్య శెట్టి, గంగిరెడ్డి, రాజేష్, హరిబాబు, సురేష్ ఆనంద్, దేవా, ప్రకాశం, వెంకట్రాములు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

మానవపాడు: మంత్రి నిరంజన్‌రెడ్డిపై ఎమ్మెల్యే రఘునందన్‌రావు చేసిన ఆరోపణలను జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి ఖండించారు. బుధవారం మండలంలోని చందూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల రూరల్: మంత్రి నిరంజన్‌రెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేసిన బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు తక్షణమే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వపల్లయ్య బుధవారం ప్రకటనలో కోరారు.

రాజోళి: మంత్రి నిరంజన్ రెడ్డిపై ఎమ్మెల్యే రఘునందన్‌రావు చేసిన నిరాధార ఆరోపణలు సరికాదని ఎంపీపీ మరియమ్మ అన్నారు. మండల కేంద్రంళిలో బుధవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో నతానియేల్, వెంకటేశ్వర్లు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

24న జన జాతర



అలంపూర్: మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 24వ తేదీన జనజాతర నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాజు అన్నారు. బుధవారం పట్టణంలోని కేవీపీఎస్ కార్యాలయం ఆవరణలో సామాజిక కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జన జాతరకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగా రక్షణ కోసం, రిజర్వేషన్ల పరిరక్షణ, బీసీ కులగణన, సామాజిక న్యాయం, మత సామరస్యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా జన జాతర నిర్వహిస్తున్నామన్నారు. పట్టణంలో నిర్వహించే జన జాతరకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి నరసింహ, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదన్న, కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు అలీ అక్బర్, కార్యదర్శి అశన్న, నాయకులు నాగరాజు, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఏర్పాటు

శాంతినగర్: వడ్డేపల్లి మండలంలోని రామాపురంలో స్వశక్తికరణ్ అభియాన్‌లో భాగంగా బుధవారం నాలుగు బూత్ కమిటీలు ఏర్పాటు చేసినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ ఈశ్వర్, మండల అధ్యక్షుడు నరసింహులు పాల్గొన్నారు.